నూతన సాంకేతికతతో మరింత ముందుకెళ్లాలి

డీసీపీ సురేశ్‌కుమార్

కుత్బుల్లాపూర్, జూలై 30: పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను మరింత పటిష్టం చేసేలా చర్యలు తీసుకోవాలని బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఐటీ ఆప్లికేషన్స్, ఇతర సాంకేతిక పరిజ్ఞానంపై తీసుకోవాల్సిన పలు అంశాలపై పోలీసులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కేసుల్లో అడ్డంకిగా ఉన్న పలు అంశాలను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వెనువెంటనే పరిష్కారమయ్యేలా అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాలానగర్ జోన్ డీసీపీ పరిధి ఆయా పోలీస్‌స్టేషన్ల పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన పాలనకు జీఐఎస్ ఆస్తుల సర్వే

చందానగర్‌లో ప్రారంభించిన కార్పొరేటర్ మంజులారెడ్డి

జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆస్తుల సర్వేను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

కొండాపూర్, జూలై 30:పట్టణ నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) ఆస్తుల సర్వేకు ప్రజలు సహకరించాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె చందానగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎంక్లేవ్ కాలనీలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీ నిర్వహణను మెరుగుపర్చేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆస్తుల సర్వేకు సహకరించాలన్నారు.సర్వే నిర్వహణలో భాగంగా హాజరయ్యే సిబ్బందికి సరైన పత్రాలను చూపించి, పూర్తి వివరాలు అందించాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, జూలై 30 : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన ప్రకారం.. మేడ్చల్ ప్రాంతానికి చెందిన బాలరాజు(43) గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబానికి భారం అవుతున్నానని మనస్థాపానికి గురయ్యేవాడు. దీనిలో భాగంగానే మేడ్చల్‌లోని చెరువు వద్దకు వెళ్లి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాన్ని వెలికితీసి గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

మూసాపేట,జూలై30: అక్రమంగా గంజాయిని నిల్వ చేసి సేవిస్తూ... విక్రయిస్తున్న ముగ్గురు యువకులను కూకట్‌పల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేసి వారి నుంచి 100గ్రాముల (12ప్యాకట్ల) గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... మూసాపేట మేట్రో స్టేషన్ పక్కన గల పాడుబడ్డ బిల్డింగ్ ఖాళీ స్థలంలో పలువురు యువకులు అక్రమంగా గంజాయి సేవిస్తూ, అమ్ముతున్నారన్న పక్కా కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు ఆదేశాల మేరకు డీఐ వెంకటేశం ఆధ్వర్యంలో ఎస్సై ఇం ద్రసేనారెడ్డి సిబ్బందితో దాడి చేశారు. కూకట్‌పల్లి మైత్రినగర్‌కు చెందిన లింగరెడ్డి సాయి వెంకటకృష్ణరెడ్డి(25)ప్రైవేట్ జాబ్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన తన్నీరు మహేందర్(25)ఐస్‌క్రీమ్ వ్యాపారం, జగద్గిరిగుట్ట ఇంద్రమ్మ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన కొమ్ము రాకేశ్(22)డెలివరీ బాయి. ముగ్గురిని అరెస్టు చేసివారి నుంచి 100 గ్రాముల 12 ప్యాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిఫ్ట్‌లో నేడు ఓరియెంటేషన్ నూతన బ్యాచ్ ప్రారంభం

మాదాపూర్, జూలై 30: నిఫ్ట్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల కొత్త బ్యాచ్ కొరకు ఓరియెంటేషన్ కొరకు జూలై 31 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు 3 రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిఫ్ట్ అధ్యాపక బృందం తెలిపింది.

ఆస్తిపన్ను లెక్కా.. పక్కగా ఉండేలా చర్యలు

■ రెవెన్యూ అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీశ్

మూసాపేట సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీశ్, డీసీలు రమేశ్, కృష్ణయ్య, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 30: జీహెచ్‌ఎంసీ పరిధిలో ఆస్తిపన్ను లెక్కను పక్కాగా ఉండేలా కార్యాచరణ సిద్ధం చేశామని, వందశాతం భవనాల నుంచి ఆస్తిపన్ను వసూలే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు జీహెచ్‌ఎంసీ రెవెన్యూ విభాగం అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీశ్ అన్నారు. మంగళవారం మూసాపేట సర్కిల్ పరిధిలోని సాయినగర్‌లో జీహెచ్ ఎంసీ చేపట్టిన ఆస్తిపన్ను సర్వేను రెవెన్యూ విభాగం అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీశ్, జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు రమేశ్, కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహానగరంలో భవనాలు, వాణిజ్య సముదాయాలకు చెందిన పన్నులు పక్కాగా ఉండాలని, పన్ను పరిధిలోకి రాని భవనాలు, వాణిజ్య సముదాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా భవన నిర్మాణ అనుమతుల వివరాలు, నివాస యోగ్యపత్రం (ఓసీ), తాజా ఆస్తిపన్ను చెల్లింపు రసీదు, నీటి విద్యుత్ బిల్లులు, యజమాని గుర్తింపు కార్డు, వాణిజ్య భవనమైతే ట్రేడ్ లైసెన్స్ వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. ప్రతి భవనం నుంచి ఆస్తి వసూళు చేయాలన్నది లక్ష్యమన్నారు. డ్రోన్, క్షేత్రస్థాయి సర్వేతో భవనాలను పక్కాగా గుర్తించి, ఎన్ని నిర్మాణాల నుంచి పన్ను వసూలవుతుంది.. ఆస్తిపన్ను మదింపు జరుగని భవనాలు ఎన్ని.. ఆస్తిపన్ను కేటగిరిలోకి రాని భవనాలు ఎన్ని తేల్చనున్నట్లు తెలిపారు. వాణిజ్య భవనాల యజమానులు.. నివాస కేటగిరీలో ఆస్తిపన్ను చెల్లిస్తున్నారా అన్న అంశాలను గుర్తించడం జరుగుతుందన్నారు. విస్తీర్ణం ఎంత, పన్ను ఎంత చెల్లిస్తున్నారు అన్న వివరాలను కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా పన్ను ఎక్కువ చెల్లించిన వారికి సవరణ చేయనున్నట్లు తెలిపారు. కాగా.. అక్రమ నిర్మాణాలకు వందశాతం పెనాల్టీని విధించడం, ఇప్పటి వరకు మదింపు జరగని భవనాలకు జీహెచ్‌ఎంసీ చట్టం ప్రకారం పెనాల్టీతో పన్నులను నిర్ణయించనున్నట్లు తెలిపారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం, తీసుకున్న వారిలో పునరుద్ధరణ చేస్తున్న వారు ఎందరో కూడా గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సర్వే పూర్తైన తర్వాత అందరూ ఆస్తిపన్ను పరిధిలోకి వస్తారని, అందరూ పక్కగా పన్నులు చెల్లించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్ రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. – *దుండిగల్, జూలై 30*

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

బహదూర్‌పల్లిలో వీధికుక్కలను పట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

దుండిగల్, జూలై 30 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వీధికుక్కల బెడదను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కె.సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పల్లిలోని పలు వార్డుల్లో సంచరిస్తున్న 14 వీధి కుక్కలను పట్టుకున్న మున్సిపల్ సిబ్బంది వాటిని బ్లూక్రాస్ సొసైటీకి అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వీధికుక్కల బెడద నుంచి ప్రజలను ప్రధానంగా వృద్ధులు, చిన్నారులను రక్షించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆయన ఎక్కడైనా వీధి కుక్కలు ఉంటే తమ(మున్సిపల్ అధికారులు)దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది, బ్లూక్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రహదారులపై ఆక్రమణలు తొలగించాలి

జడ్సీ ఉపేందర్‌రెడ్డి

ట్రాఫిక్ సమస్యలపై స్థానికులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్, జూలై 30 : ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లో అంతర్గత రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా ఉన్న ఆక్రమణలను తొలగించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే గృహ వాణిజ్య నిర్వాహకులను ఉపేక్షించవద్దని కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జోన్ పరిధిలోని చందానగర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో మంగళవారం డీసీ రజనీకాంత్‌రెడ్డి సహా పలు విభాగాల అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పీజేఆర్ఎన్క్లేవ్, అపర్ణ రోడ్, లింగంపల్లి మార్కెట్, బొటానికల్ గార్డెన్ ప్రాంతాల్లో కాలినడకన పర్యటించి పలు అంశాలను ఆయన పరిశీలించారు. జడ్సీ మాట్లాడుతూ.. పీజేఆర్ ఎన్క్లేవ్ అపర్ణ రోడ్‌లో రహదారులు కుంచించుకుపోయేలా చేపట్టిన ఆక్రమణలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన డివైడర్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రీన్ వేస్టేజ్, మట్టికుప్పల తొలగింపుతో పాటు రహదారులపై ఏర్పడ్డ గుంతలను తక్షణమే నింపాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ మెహ్రా, గణపతి, డాక్టర్ కార్తిక్, డీఈ దుర్గా ప్రసాద్, ఏఈ మహేశ్, అపర్ణ విల్లాస్ ఫెడరేషన్ అధ్యక్షురాలు రాణి రెడ్డి, మధుసూదన్, ప్రతినిధులు పాల్గొన్నారు.

– జోన్ పరిధిలోని వీధి దీపాల నిర్వహణపై జడ్సీ ఉపేందర్‌రెడ్డి తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. వీధి దీపాల నిర్వహణపై పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలని, పని చేయని వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీ రహదారులపైనా ఎక్కడ వీధి దీపాలు పని చేయకపోయినా మార్చాలన్నారు. వీధి దీపాలపై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆగస్టు 3లోగా అన్ని పరిష్కరించాలని జడ్సీ ఆదేశించారు. కార్యాలయంతో ట్విట్టర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ స్పష్టం చేశారు. సమావేశంలో ఎలక్ట్రికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

రహదారిపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి

మల్లంపేట్-ఖాజీపల్లి రహదారిపై ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

దుండిగల్, జూలై 30: రహదారిపై నీరునిలువ ఉండకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ ఔటర్‌ఆర్ రింగ్ రోడ్డు సమీపంలో, ఖాజీపల్లి వెళ్లే దారిలో ఇటీవల కురిపిన వర్షాలతో రోడ్డుపక్కన నీరు భారీగా నిల్వడంతోపాటు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంతాన్ని మంగళవారం శంభీపూర్‌కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో ఆయన రోడ్డుపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఖాజీపల్లి మాజీ సర్పంచ్ నవీన్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వైస్ చైర్మన్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు మంగళవారం కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో వెలసిన సమస్యలను పరిష్కరించాలని కోరగా.. శంభీపూర్‌కృష్ణ సానుకూలంగా స్పందించారు.

పైప్‌లైన్ పనులు వేగంగా పూర్తి చేయాలి

మియాపూర్, జూలై 30: హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ ప్రగతినగర్ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ మంజీరా పైప్‌లైన్ లీకేజీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు జలమండలి ట్రాఫిక్ అధికారులతో కలిసి పైప్‌లైన్ లీకేజీ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి పైప్‌లైన్లపై తగు పర్యవేక్షణ చేపట్టాలని లీకేజీ సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తగు ముందు జాగ్రత్తలతో మరమ్మతులను పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ సీఐ వెంకటేశ్, నాగ ప్రియ తదితరులు ఉన్నారు. ఆదిత్యనగర్ పార్కులో చేపడుతున్న ప్రహరీ నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు.

కార్మిక సమస్యల సాధనకు పోరాడుతాం

జగద్గిరిగుట్ట, జూలై 30: కనీస వేతనం, హక్కుల సాధనకు ప్రభుత్వంపై పోరాడుతామని మున్సిపల్ కార్మికులు నినదించారు. జీహెచ్‌ఎంసీ, స్థానిక మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మంగళవారం ఇందిరాపార్కులో ధర్నా జరిపారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లు, శివారు మున్సిపాలిటీల నుంచి ఏఐటీయూసీ, కార్మిక సంఘాల నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. రాంకీకంపెనీ కాంట్రాక్టు రద్దు, కనీస వేతనం రూ.26వేలు, కార్మికుల పర్మినెంట్, ఈఎస్ఐ, పీఎఫ్, బీమా వర్తింపజేయడం తమ డిమాండ్లని తెలిపారు. ఆయా మున్సిపల్ కార్యాలయాలు, చౌరస్తాల్లో సమావేశమై ఇందిరాపార్కుకు వెళ్లారు. నేతలు హరినాథ్‌రావు, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్నాలో కుత్బుల్లాపూర్ కార్మికులు, నేతలు

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు, కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 30 : వివేక్‌నగర్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. మంగళవారం వివేక్‌నగర్ కమ్యూనిటీహాల్ లో వివేక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ పి.బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వివేక్‌నగర్ కాలనీలో నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ... స్థానికంగా ప్రజా సమస్యలను తన దృష్టికి, ఎమ్మెల్యే కృష్ణారావు, అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత కమిటీ తీసుకోవాలని తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ముత్యాపాగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వి.అనిల్‌కుమార్, కోశాధికారిగా ఎల్.రవీందర్, ఉపాధ్యక్షులుగా ధనుంజయ గౌడ్, టి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా పి.కృష్ణ, ప్రసాద్, సత్యనారాయణ, సురేశ్, సత్తయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాంచందర్, పి.రమేశ్, బాలాకృష్ణ, సుబ్బు, మహిళా కార్యదర్శులుగా జి.లక్ష్మి, సరోజిని, లలితా, శోభ, సభ్యులుగా చారి, రాజ్‌కుమార్, మల్లేశ్, యాదమ్మ, సతీశ్, సత్యనారాయణ, రమేశ్, రవీందర్‌గౌడ్, బి.మల్లేశ్, శేఖర్, సలహాదారులుగా శోభిత్‌రాజ్, వెంకట్‌రావు, వెంకన్న బాబు ప్రమాణ స్వీకారం చేశారు.

శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

మాదాపూర్, జూలై 30: తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే-ఐజేయూ) సంఘం శేరిలింగంపల్లి నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కొండా విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మియాపూర్ ఆల్విన్‌కాలనీ చౌరస్తాలోని వీఆర్ అశోక గ్రాండ్ హోటల్‌లో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా జర్నలిస్టులు జాతీయ కౌన్సిల్ సభ్యులు సలీం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, బాల రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిషన్‌లు నూతన కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా కొండా విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్ యాదవ్, కోశాధికారులుగా ప్రణయ్, డి. శ్రీనివాస్, కోశాధికారి వరుణ్, జాయింట్ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి, సదానరేశ్, ప్రవీణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేశ్, శంకర్, నాగరత్నం, ఎండి యాసిన్, రమేశ్‌లను సభ్యులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటికి ప్రెస్‌క్లబ్ సభ్యులు పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రెస్‌క్లబ్ కమిటీకి పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు సభ్యులు

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

దోమలను అరికట్టేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యూజీడీ ప్రాజెక్టు అధికారి ఇంద్రసేన పేర్కొన్నారు. మంగళవారం మూసాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో ఇంద్రసేనా, సీఓ కిరణ్ ఆధ్వర్యంలో ప్రస్తుతం డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, మెదడువాపు, భోదవ్యాధి(ఫైలేరియా) వంటి వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనా మాట్లాడుతూ... కాలనీలు, బస్తీలలో నీటి నిల్వలను ఆవాసంగా చేసుకుని దోమలు వృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ మురళి, ఆర్పీలు శ్రావణి, ఊర్మిళ, ఎంటమాలజి సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– *మూసాపేట, జూలై30*

ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి : ఎమ్మెల్యే

సప్తగిరి కాలనీలో ట్రాఫిక్ అధికారులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 30: ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు గంటల తరబడి నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ ఆలనీ, భాష్యం స్కూల్, సప్తగిరి కాలనీలలో ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం సాయంత్రం వేళలో తీవ్రమైన ట్రాఫిక్‌తో గంటల తరబడి రహదారులపై నిరీక్షించాల్సి వస్తుందని, ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు డివైడర్లు ఏర్పాటు చేయాలని, తగు సిగ్నల్ సూచికలను ప్రదర్శించాలని, రహదారులపైకి వచ్చే వ్యాపార వాణిజ్యాలను నియంత్రించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రహదారుల విస్తరణ, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఐ ముత్తు, ఎస్ఐ రమేశ్, పార్టీ నేతలు నాయినేని చంద్రకాంత్‌రావు, శర్మ, ఎల్లం నాయుడు, వినోద్ పాల్గొన్నారు.

– ఆల్విన్ ఆలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేజ్ 2కు చెందిన ఓం ప్రకాశ్‌కు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.18,000 ఆర్థిక సాయానికి చెందిన చెక్కును ఎమ్మెల్యే గాంధీ తన నివాసంలో అందించారు.

ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



బృందావన్‌కాలనీలో ఫలహారం బండ్ల ఊరేగింపు.. పాల్గొన్న నాయకులు, ప్రజలు

శేరిలింగంపల్లి/మియాపూర్/కేపీహెచ్‌బీ కాలనీ/బాలానగర్/జగద్గిరిగుట్ట, జూలై 30 : బోనాల్లో భాగంగా ఫలహారం బండి ఊరేగింపు రాయదుర్గంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. యువకుల నృత్యాలు, డప్పుల దరువుల మధ్య కళాకారుల ఆటపాటలతో వైభవంగా ఊరేగింపు కొనసాగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరై పూజలు చేశారు.

– మియాపూర్: మియాపూర్‌లో బోనాల్లో భాగంగా ఫలహారం బండి ఊరేగింపులో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి డివిజన్ ఆచార్య వినోభాభావేపురం (ఏవీబీపురం)శ్రీకాకులంబస్తీలోని శ్రీతలుపులమ్మ తల్లి ఆలయంలో బోనాలను ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు వాసు, సుదర్శన్, రమేశ్, ప్రవీణ్, చందర్‌రావు, పాల్గుణరావు, వెంకట్‌రావు, అనిల్, మేఘనాథ్, పాపారావు, కిరణ్ ఉన్నారు.

– బాలానగర్: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. బృందావన్‌కాలనీలో సాయి ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరై అమ్మవారికి పూజలు చేశారు.

– జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట మఖ్థూంనగర్ ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో పూజలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో జైహింద్, నరేందర్, సత్యనారాయణ, విఠల్, లక్ష్మణ్, విగ్నేష్, మహమూద్, నర్సింహారెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సోమయ్యనగర్‌లో నరేందర్ నిర్వహించిన ఎల్లమ్మ లగ్గం వేడుకల్లో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

రోడ్డు ప్రమాదాలు నివారించడం అందరి బాధ్యత

జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

జీడిమెట్ల బస్ డిపోలో డ్రైవర్లక